# తిరుప్పావై ప్రశ్నావళి-జవాబులతో

తిరుప్పావై గురించి ప్రాధమిక అవగాహన ఆధారంగా తయారు చేసిన 108 ప్రశ్నలు-జవాబుల గోష్టియే ఈ తిరుప్పావై ప్రశ్నావళి. ఇది ఎవరి జ్ఞానాన్ని పరీక్షించడానికో లేదా ఏ కొందరినో విజేతలుగా ప్రకటించడానికో సంకలనం చేసిన ప్రశ్నావళి కాదు. శ్రీకృష్ణుడు అందరినీ కలిసి రమ్మన్నాడు లౌకిక సుఖాలు ఎవరికి వారు అనుభవించేవి, కాని భగవత్ అనుభవం అందరితో కలిసి చేసేవి, దాన్నే గోష్టి అంటారు.

1. ఆండాళ్ అని ఎవరికి పేరు?

=గోదాదేవి.

2. తిరుమల ఆలయంలో ధనుర్మాసంలో దేని బదులుగా తిరుప్పావై గానం చేస్తారు?

= సుప్రభాతం బదులుగా.

3. ఏది అసలైన మంచిరోజని గోదాదేవి చెప్పినది?

=భగవంతుని పొందాలి అని మన మనసులో పడిన రోజే మంచిరోజు.

4. గోదాదేవి తులసివనంలో లభించగా పెంచిన తండ్రి ఎవరు?

=శ్రీ విష్ణు చిత్తులు.

5. ఆళ్వారులు ఎంతమంది?

=12మంది.

6. గోదాదేవి ఎవరి అంశగా అవతరించింది?

=భూదేవి.

7. గోదాదేవి తిరుప్పావైను ఏ భాషలో గానం చేసింది?

=తమిళ భాష.

8. తిరుప్పావై ఏ దివ్య ప్రబంధములోని భాగము?

=నాలాయిర్ దివ్యప్రబంధము.

9. శ్రీ వైష్ణవ దివ్యదేశాలు ఎన్ని?

=108.

10. గోదాదేవి అవతరించిన దివ్యదేశం పేరు ఏమిటి?

=శ్రీవిల్లిపుత్తూరు.

11. దామోదరుడు అని శ్రీకృష్ణుని ఎందుకు పిలుస్తారు?

=దామము (త్రాడు) ఉదరము నందు కలవాడు కనుక.

12. శ్రీవిల్లిపుత్తూరు గోపురం ఎత్తు ఎంత?

=196 అడుగులు.

13. 'లోకాఃసమస్తాఃసుఖినో భవంతు' అనే భావన తిరుప్పావై ఎన్నవ పాశురంలో చెప్పబడినది?

=మూడవ పాశురం.

14. శ్రీవిల్లిపుత్తూర్ లోని రంగనాథ ఆలయంలో రాత్రి పూట స్వామికి చేసే ఆరగింపుకు ఏమని పేరు?

=తిరుసాదము.

15. శ్రీవిష్ణుచిత్తులు వారు తానకు తులసివనంలో లభించిన ఆండాళ్ కు మొదట పెట్టిన పేరు ఏమిటి?

=కోదై (గోదా)

16. పెరియాళ్వారుని (శ్రీవిష్ణుచిత్తులు) భగవంతుడి ఏ అంశగా భావిస్తారు?

=గరుడాంశము.

17. తిరుప్పావైను సంస్కృతంలో ఏమంటారు?

=శ్రీవ్రతము.

18. మేఘాన్ని ఎలా గర్జించమని గోదాదేవి చెబుతుంది?

=పరమాత్మ చేతిలోని శంఖమువలే.

19. శ్రీవేంకటేశ్వరుని చేరుటకై గోదాదేవి ఎవరిని వేడుకొన్నది?

=మన్మధుని

20. తల్లివద్ద కృష్ణుడు ఎలా ఉంటాడని గోదాదేవి చెప్పినది?

=సింహం పిల్లవలె.

21. తిరుప్పావై వ్రతమును ఆచరించుటకు అర్హత యేమిటి?

=ధృడమైన కోరిక, పట్టుదల.

22. కాలం కలసి రాకుండా దిక్కుతోచని స్థితి ఉన్నపుడు తిరుప్పావై ఎన్నవ పాశురాన్ని ప్రతిరోజు11 సార్లు పారాయణం చేయాలని చెబుతారు?

=మొదటి పాశురం.

23. శ్రీకృష్ణుడు యశోదగర్భాన జన్మించాడని గోదాదేవి ఎందుకు కీర్తిస్తుంది?

=దేవకీపుత్రుడని కీర్తిస్తే కంసుడికి తెలిసి పోతుందేమోనని. (భావనా పరాకాష్ఠ)

24. ధనుర్మాస వ్రతం పాటించేటపుడు చేయవలసిన పనులేవో, చేయకూడని పనులేవో తిరుప్పావై ఎన్నో పాశురంలో చెప్పబడినది?

=రెండవ పాశురం.

25. తిరుప్పావై మూడవ పాశురంలో దశావతారాలలోని ఏ అవతారం గానం చేయబడినది?

=వామన అవతారం.

26. ఆళ్వార్లకు మరో పేరేమిటి?

=వైష్ణవ భక్తాగ్రేసరులు. దైవభక్తిలో మునిగి లోతు తెలుసుకున్నవారు కాపాడువారు అని అర్థము.

27. నెలకు ఎన్ని వర్షాలు కురవాలని గోదాదేవి చెప్పినది?

=మూడు.

28. మేఘాన్ని ఏ విధంగా మెరవుమని గోదాదేవి శాసిస్తుంది?

=పద్మనాభుడి చేతిలోని సుదర్శన చక్రం వలె.

29. శ్రీకృష్ణుడు ఎక్కడ జన్మించాడో చెప్పడానికి గోదాదేవి చెప్పిన పేరు ఏమటి?

=ఉత్తర మధుర. (మధుర మీనాక్షి అని అనుకోకుండా వుండడానికి).

30. 'పెరునీర్' అంటే 'పెద్ద మనస్సున్న నది' అని గోదాదేవి ఏ నదిని కీర్తిస్తుంది?

=యమునా నది.

31. మనందరం పాటించవలసిన ఏ గుణాన్ని గోదాదేవి నాల్గవ పాశురంలో చెబుతుంది?

=దానగుణం.

32. లోకాన్ని సుఖపెట్టే లక్షణం ఉండాలని గోదాదేవి ఎవరికి చెబుతుంది?

=వర్షానికి.

33. పరమాత్మ వద్దకు వచ్చేటపుడు ఎలా రావాలని గోదాదేవి చెబుతుంది?

=పరిశుద్ధులమై (త్రికరణ శుద్ధిగా) రావాలి.

34. విగ్రహరూపంలో వున్న పరమాత్మపై మనకు మంచి విశ్వాసం కలగాలంటే తిరుప్పావై ఎన్నవ పాశురం పారాయణ చేసుకోవాలి?

=ఐదవ పాశురం.

35. విష్వక్సేన అంశగా గల ఆళ్వారు పేరేమిటి?

=నమ్మాళ్వారు.

36. తిరుప్పావై ఆరవ పాశురం నుండి ఏ వ్రతం ప్రారంభమవుతుంది?

=బుద్ధివ్రతం.

37. గోదాదేవి మొదటగా మేల్కొనే గోపికను ఏమని పిలుస్తుంది?

=పిళ్ళాయ్ (పిల్లా).

38. తిరుప్పావై ఆరునుండి పదిహేను వరకు గోదాదేవిచే లేపబడు గోపికలను ఎవరితో పోల్చి చెబుతారు?

=ఆళ్వార్లతో.

39. గద (కౌమోదకీ) అంశ గా గల ఆళ్వారు ఎవరు?

=పూదత్తాళ్వారు.

40. తిరుప్పావైలోని ఏడవ పాశురం ఏ దివ్యదేశంలో రెండుసార్లు పాడుతారు?

=శ్రీపెరుంబుదూరులో ఆదికేశవ పెరుమాళ్ సన్నిధిలో.

41. కీచుకీచుమని అరిచే ఏ పక్షులు తిరుప్పావైలో ప్రస్తావించబడ్డాయి?

=భరద్వాజ (చాతక) పక్షులు.

42. తిరుప్పావై ఏడవ పాశురంలో స్మరింపబడిన ఆళ్వారు ఎవరు?

=కులశేఖరాళ్వార్.

43. మనకు తెలిసిన మంచి విషయాలు పదిమందితో పంచుకోవాలని మనకు తెలియచేసే ప్రాణులేవి?

=పక్షులు.

44. ఎనిమిదవ పాశురంలో నిద్రలేపబడు గోపిక ఏ ఆళ్వారును సూచిస్తుంది?

=నమ్మాళ్వారు.

45. పశువులను ప్రాతఃకాలాన్నే చిరుమేత కొరకు వెళ్ళే పచ్చిక బయళ్లను తిరుప్పావైలో ఏమంటారు?

=శిరువీడు.

46. భగవానుడి కౌస్తుభాంశముతో పోల్చబడిన ఆళ్వారు ఎవరు?

=కులశేఖరాళ్వార్.

47. అగస్త్యుడు నిలిచిన ఊరుకు ఏమని పేరు?

=కుంభకోణం.

48. పదకొండవ పాశురం నుండి ఏ వ్రతం ప్రారంభమవుతుంది?

=ప్రీతి వ్రతం.

49. కర్మయోగాన్ని చెప్పిన ఆళ్వారు ఎవరు?

=పూదత్తాళ్వార్.

50. పదమూడవ పాశురంలో చెప్పబడిన గోపికల రెండు వర్గాలు ఎవరెవరికి చెందినవారు?

=శ్రీకృష్ణుని వర్గం, శ్రీరాముని వర్గం.

51. పదమూడవ పాశురంలో శ్రీకృష్ణుని ఏ లీల తెలుపబడింది?

=బకాసుర వధ.

52. సన్యాసులు ధరించే కాషాయ వస్త్రాలు దేనిని సూచిస్తాయి?

=త్యాగం.

53. శ్రీవత్సము అంశగా గల ఆళ్వారు ఎవరు?

=తిరుప్పాణి.

54. తిరుప్పావై జీయర్ అని ఎవరికి పేరు?

=భగవద్రామానుజులు.

55. తిరుప్పావై 30 పాశురములలో మధ్యదైన 15వ పాశురంలో చెప్పబడిన భక్తుని విశేష లక్షణమేమి?

=నానేదానాయిడుగ- అంటే ‘దోషము నా యందే కలదు”.

56. శ్రీకృష్ణుడు కువలయాపీడమను ఏనుగును సంహరించుటలో అంతరార్థమేమి?

=అహంకారమును హతమార్చుట.

57. పదహారవ (16వ) పాశురం నుండి ఏ వ్రతము ప్రారంభమగుచున్నది?

=దాస్య వ్రతము.

58. గోపికలు ఆచార్యునిగా ఎవరిని భావిస్తున్నారు?

=నందగోపుని (భగవానుని అందించారు కనుక)

59. కోయిల్ అనగా ఏమి?

=కోన్ అనగా స్వామి. ఇల్ అనగా స్థానము. - భగవంతుని నివాసము.

60. నందుణ్ణి ఏ గుణము గలవానినిగా గోపికలు కీర్తిస్తారు?

=దాన గుణము.

61. గోపికలు ఎంబెరుమాన్ (మా స్వామీ) అని ఎవరిని పిలుస్తారు?

=నందుడు.

62. భగవానుడి ధనురంశగా గల ఆళ్వారు ఎవరు?

=తిరుమంగై యాళ్వారు.

63. గోపికలు తమ వంశమునకు 'మంగళ దీపమని' ఎవరిని కీర్తిస్తారు?

=యశోద.

64. శెంపొర్కళలడి-ఎర్రని బంగారు కడియం దాల్చిన పాదం (Golden leg) గలవాడని గోపికలు ఎవరిని కీర్తించెను?

=బలరాముడు.

65. నీళాదేవి ఎవరు?

=కృష్ణుని మేనమామైన కుంభుని కూతురు.

66. యశోద తమ్ముడు ఎవరు?

= కుంభుడు.

67. భగవానుడి ఖడ్గము (నందకము) అంశముగా గల ఆళ్వారు ఎవరు?

=పేయాళ్వారు.

68. ఆండాళ్ అలంకరణలో విశేషమేమిటి?

=ఎడమవైపు కొప్పు. ఎడమచేతిలో చిలుక.

69. భగవద్రామానుజులు అత్యంత ప్రేమతో అనుసంధానం చేసే పాశురమేది?

=18 వ పాశురం.

70. లక్ష్మీ అమ్మవారి కటాక్షం లభించాలంటే ఏ పాశురాన్ని నిత్యం 11 సార్లు పఠించాలి?

=18వ పాశురం.

71. శ్రీకృష్ణుడు శయనించిన మంచపు కోళ్ళు ఏ ఏనుగు దంతాలతో చేయబడ్డాయని గోదాదేవి వర్ణించినది?

=కువలయాపీడము.

72. అశ్వినీ దేవతలు ఎవరు?

= సంజ్ఞాదేవి కుమారులు ఇద్దరు- నాసత్యుడు, దస్రుడు.

73. గోపికలు నీళాదేవినుండి ఏ వస్తువులు వరముగా పొందిరి?

=అద్దము, విసనకఱ్ఱ.

74. తిరుప్పావై 20 వ పాశురం పారాయణ వలన ఏ లౌకిక కోరికలు తీరును?

=కుటుంబ కలహాలు తొలగి అన్యోన్య దాంపత్య జీవనం.

75. ఇరవై మూడవ పాశురంలో గోపికలు పరమాత్మను ఏ జంతువుతో పోల్చిరి?

=మృగరాజగు సింహము.

76. ప్రసిద్ధములైన మూడు గుహల పేర్లేమిటి?

=అహోబిలం, పాండవుల గుహ, వ్యాస గుహ.

77. పరమాత్మ వద్ద ఎట్టి వాసన యుండును?

=సర్వగంధః -సర్వవిధ పరిమళములు.

78. పరమాత్మ బ్రహ్మకు వేదోపదేశము చేయుటను ఏ జంతువు అరుపుతో పోలుస్తారు?

=సింహ గర్జన.

79. కిరీటాలు ఎన్ని రకాలు? వాటి పేర్లేమిటి?

=మూడు-కిరీటం, మకుటం, చూడావతంసము.

80. కపిత్థవృక్షమనగా ఏ చెట్టు?

=వెలగ చెట్టు.

81. ఇరవై ఆరవ పాశురం నుండి ఏ వ్రతం ప్రారంభమవుతుంది?

=భోగవ్రతము.

82. ఇరవై ఆరవ పాశురాన్ని ఏ దివ్యదేశంలో రెండుసార్లు చదువుతారు?

=శ్రీవిల్లిపుత్తూరు.

83. పరమాత్మ యొక్క శంఖమునకు ఏమని పేరు?

=పాంచజన్యము.

84. ఇరవై ఏడవ పాశురంలో పేర్కొనబడిన కూడార్ ఎవరు?

=సర్వేశ్వరునితో కూడి ఉండుటకు ఇష్టపడని వారు.

85. ఇరవై ఏడవ పాశురం రోజు సమర్పించే ప్రసాదం పేరు ఏమిటి?

=కూడారై ప్రసాదం (108 వెండి గంగాళాలలో ఈ ప్రసాదం ఆరగింపు చేస్తారు)

86. భగవంతుడి శిశుపేరు (చిన్నపేరు) ఏమిటి?

=గోవింద.

87. భగవానుడి సుదర్శన చక్రాంశముగా గల ఆళ్వారు ఎవరు?

= తిరుమొళిశై యాళ్వారు.

88. కృష్ణునికి, గోపికలకు ఉన్న సంబంధం దేనితో పోల్చబడినది?

=సూర్యునికి, కాంతికి గల సంబంధము.

89. గోదాదేవి తాను ఎవరి వెనుక వెళ్తున్నట్లు ఇరవై ఎనిమిదివ పాశురంలో పాడుతుంది?

=ఆవుల వెనుక.

90. ధనుర్మాసములో ఎన్నవ పాశురము చదివే రోజున స్వాములకు నూతన వస్త్రములు సమర్పించే సంప్రదాయము కలదు?

=27 వ పాశురం.

91. పొత్తామరై అడి- అందమైన తామర పూవు వంటి బంగారు ఛాయ కలిగిన పాదములు ఎవరివి?

=శ్రీకృష్ణునివి.

92. భగవంతుని పాదములకు మంగళం పాడుట ఎవరి లక్షణము?

=దాసుని లక్షణములు.

93. 'అజాయమానః' (పుట్టుక లేనివాడు) అని పరమాత్మను గూర్చి పలికిన ఉపనిషత్తు వెంటనే మాటమార్చి ఏమని పలికెను?

='బహుధా విజాయతే' (అనేక విధములుగా పుట్టుచున్నాడు)

94. సముద్రాన్ని దాటించేది ఓడ అయితే సంసారమును దాటించే ఓడ ఏది?

=విష్ణుపోతము (విష్ణువనే ఓడ)

95. పరమాత్మ గొప్పా? ఆయన దాసులు గొప్పా?

=ఆయన దాసులే గొప్ప.

96. ఏడేడు జన్మలనగా ఎన్ని జన్మలని అర్థము?

=ఎన్ని జన్మలకైనా అని అర్థము.

97. ఇరవై తొమ్మిదవ పాశురములో గోదాదేవి ఏ దివ్యదేశమును కీర్తించెను?

=అయోధ్య.

98. వఙ్గం అంటే ఏమిటి?

=ఓడ.

99. ధన్వంతరి అవతారంలో శ్రీమహావిష్ణువు చేతిలో ఏమి కలిగి వుంటాడు?

=అమృత కలశం.

100. ముప్పయ్యవ పాశురంలో పరమాత్మను ఏమని వర్ణించెను?

=తిఙ్గళ్ తిరుముగత్తు- అనగా చంద్రుని పోలిన దివ్యతిరుముఖ మండలం గలవాడా.

101. గోపికల దివ్యాభరణములేవి?

=కృష్ణుని ప్రాణము కంటే ఎక్కువగా ప్రేమించుటయే.

102. శ్రీ విల్లిపుత్తూరు ఎటువంటిదని గోదాదేవి కీర్తించెను?

=అణి పుదువై- ఈ జగత్తుకే మణివంటిది.

103. శ్రీవిష్ణుచిత్తుల వారు తమ మెడలో ఏ మాల ధరించెను?

=పైమ్ కమల తణ్తెరియల్ - నల్లని చల్లని తామర పూసల మాల.

104. గోదాదేవి ముప్పైవ పాశురంలో తాను ఎవరి కూతురునని చెప్పెను?

= పట్టర్ పిరాన్ కోదై (శ్రీవిష్ణుచిత్తుల వారి గోదాదేవిని).

105. తిరుప్పావై ఎటువంటి మాల?

=ముప్పై తమిళ పాశురములనే పూసలతో చేయబడ్డ మాల.

106. శ్రీకృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం 'ఆముక్తమాల్యద' ఎవరి పేరు?

= గోదాదేవి.

107. శ్రీకృష్ణదేవరాయలు రచించిన ఆముక్తమాల్యదలో ఎవరి కల్యాణం వర్ణింపబడినది?

=గోదాదేవి మరియు శ్రీరంగేశుల కల్యాణం.

108. భగవానుడి వనమాల అంశగా గల ఆళ్వారు పేరేమిటి?

=తొండరపడిప్పొడియాళ్వార్.

జై శ్రీమన్నారాయణ!